సావిత్రీబాయి పూలే జీవితం ఆదర్శనీయం


భానుపురి : నివాళులర్పిస్తున్న అన్నపూర్ణ, శ్రీనివాస్‌గౌడ్


సూర్యాపేట టౌన్ : నివాళులర్పిస్తున్న నాయకులు, తదితరులు


సూర్యాపేట టౌన్ : టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

సూర్యాపేటటౌన్ : సావిత్రీబాయి పూలే జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని ప్రముఖ డాక్టర్ పూర రాంమూర్తి అన్నారు. మంగళవారం బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వీరబోయిన లింగయ్య యాదవ్, అనంతుల మధు పాల్గొన్నారు.

ఆర్‌వీఎస్‌పీ ఆధ్వర్యంలో..
ఆర్‌వీఎస్‌పీ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చామకూరి మహేందర్ పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో..
పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని జిల్లా కేంద్రంలోని ప్రతిభ హై స్కూల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, ప్రిన్సిపాల్ గోళ్ల శ్రీనివాస్, సుమంత్ పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో..
టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కె.అరుణభారతి పాల్గొన్నారు.

సావిత్రీబాయి ఆశయ సాధనకు కృషి చేయాలి
భానుపురి : సావిత్రీబాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సావిత్రీబాయి పూలే 192వ జయంతి సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యానారాయణ పిల్లే ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పూలే విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎస్) బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూడి నరసింహారావు, కోఆప్షన్ రియాజ్, అడ్వకేట్ అశోక్ పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..
బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చలమల నరసింహ, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ మంగళవారం సావిత్రీబాయి పూలే చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు బైరు వెంకన్న గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తండు శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో..
బడుగు, బలహీనవర్గాల మహిళల జీవితాల్లో అక్షర వెలుగులు నింపిన మహిళా జ్యోతి, చైతన్య స్ఫూర్తి సావిత్రీబాయి పూలే అని ప్రజాసంఘాల నాయకులు, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తలమల్ల హసేన్, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు మాంద్ర మల్లయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు బోడ శ్రీరాములు మాదిగ అన్నారు. సావిత్రీబాయి పూలే 192వ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక పూలే విగ్రహం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు.

ఆదర్శంగా తీసుకోవాలి
పెన్‌పహాడ్ : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, అట్టడుగు వర్గాల ప్రజలకు విద్యావ్యాప్తి కోసం కృషి చేసిన సావిత్రీబాయి పూలే జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎంఈఓ నకిరేకంటి రవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రీసోర్స్ భవనంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, నల్లా శ్రీనివాస్, వీరేందర్, గునగంటి శ్రీనివాస్, ఆర్పీలు నాగయ్య, రాజ్‌కుమార్, విజయ్, సీఆర్పీలు సైదయ్య, నాగు, వహీద్, ఐఆర్టీ పావని తదితరులు పాల్గొన్నారు.

దురాజ్‌పల్లి : సావిత్రీబాయి పూలే 192వ జయంతి వేడుకలను మంగళవారం సీపీఐ కార్యాలయంలో భారత జాతీయ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి దేవర మల్లీశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షురాలు అనంతుల మల్లీశ్వరి, జిల్లా అధ్యక్షురాలు పతాల కోటమ్మ, అలివేలు, పద్మ, రేఖ, జయసుధ, కళ, తేరోజమ్మ, అంజమ్మ వెంకమ్మ పాల్గొన్నారు

సీపీఎం ఆధ్వర్యంలో..
సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను సీపీఎం కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, ఎలుగూరి గోవిందు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, చిన్నపంగి నరసయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, సీఐటీయూ టౌన్ కన్వీనర్ మామిడి సుందరయ్య, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : సావిత్రీబాయి పూలే 191వ జయంతి వేడుకలను తిరుమలగిరిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం రాఘవేంద్ర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సావిత్రీబాయి పూలే జీవిత చరిత్ర పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూలే అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కొత్తగట్టు మల్లయ్య, రాంప్రభు, కందుకూరి సోమయ్య, కడెం లింగయ్య, జి.లింగయ్య, చంటి చారి పాల్గొన్నారు.

ఉచితంగా వైద్యపరీక్షలు..
సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం పలువురికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామచంద్రంగౌడ్, కార్యదర్శి ఐతె శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్, సోమేష్, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మహిళా లోకానికి సావిత్రీబాయి పూలే ఆదర్శంగా నిలిచారని ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. అలాగే స్థానిక వైజంక్షన్‌లో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో బైరబోయిన రామలింగయ్య, కునుకు శ్రీనివాస్, దేవాలయ చైర్మన్ విద్యాసాగర్, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ఈసీ నగేష్, సీఓలు సంతోష, ఈశ్వరి, డాక్టర్ కిరణ్ పాల్గొన్నారు.

జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో..
కాసర్లపహాడ్, జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. వేడుకల్లో పీపీఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ నర్సయ్య, రిటైర్డ్ హెచ్‌ఎం కర్నాటి రంగయ్య, హెచ్‌ఎంలు తబిత, యల్లయ్య, సోమయ్య పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండలంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యాకయ్య, గురువయ్య శ్రీనివాస్, వెంకట్రామనర్సమ్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : సావిత్రీబాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల విద్యాధికారి రాములు నాయక్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల్లో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. బీఎస్పీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం దామెర శ్రీనివాస్, మల్లయ్య, పాల్వాయి జగదీష్, సాలేహబేగం పాల్గొన్నారు.


పెన్‌పహాడ్ : నివాళులర్పిస్తున్న ఎంఈఓ రవి


తిరుమలగిరిలో నివాళులర్పిస్తున్న నాయకులు


అర్వపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో..


తుంగతుర్తి : ఉపాధ్యాయినులకు సన్మానం..


నూతనకల్ : నివాళులర్పిస్తున్న ఎంఈఓ


దురాజ్‌పల్లి : పేటలోని సీపీఐ కార్యాలయంలో..


అర్వపల్లి వైజంక్షన్‌లో..


భానుపురి : బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

క్లుప్తంగా

5న సర్వసభ్య సమావేశం
పెన్‌పహాడ్ : మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 5న మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సర్వసభ్య సమావేశానికి వివిధ శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని, ప్రజాప్రతినిధులు సమావేశానికి హాజరై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు.

ఆర్డీఆర్‌కు పరామర్శ
మద్దిరాల : మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి హైదరాబాద్‌లోని ఓ హాస్పిటల్‌లో మోకాలు ఆపరేషన్ చేయించుకోవడంతో కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ఆయనను ఆస్పిటల్‌లో కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో కీసర సంతోష్‌రెడ్డి, దొండపాటి ఆదిరెడ్డి, ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, బచ్చు అశోక్ పాల్గొన్నారు.

వైద్యాధికారులు బాధ్యతల స్వీకరణ

స్రవంతి, వైద్యాధికారి

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులుగా స్రవంతి, నాగునాయక్‌లు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. స్రవంతి సూర్యాపేట పట్టణంలోని రాజీవ్‌నగర్ ఆస్పత్రిలో కాంట్రాక్ట్ వైద్యురాలిగా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. నాగునాయక్ తుంగతుర్తిలో పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు.

జూనియర్ ఘంటసాలకు ఘన సన్మానం

సన్మానిస్తున్న అధికారులు

ఆత్మకూర్ (ఎస్): గానగంధర్వుడు ఘంటసాల శత జయంతి ఉత్సవాల్లో భాగంగా హుజూర్‌నగర్ స్పందన నాట్య మండలి నిర్వహించిన రాష్ట్ర స్థాయి పాటల పోటీల్లో ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన గ్రామీణ ఘంటసాల బుర్రి వెంకటేశ్వర్లుకు రాష్ట్రస్థాయి బహుమతి లభించింది. ఈ సందర్భంగా ఆయనను మంగళవారం శ్రీ యువ భారతి సంస్కృతి కళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పాడుతా తీయగా ఫెమ్ సంగీత దర్శకులు డాక్టర్ రాజబాబు, ప్రముఖ సాహితీ వేత్త గుంటి పిచ్చయ్య చేతులమీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. కలెక్టర్ పాటిల్, డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్ తదితరులు అభినందించారు.

టీఎల్ఎం మేళాను విజయవంతం చేయాలి
పెన్‌పహాడ్ : మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో బుధవారం టీఎల్ఎం మేళా నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ నకిరేకంటి రవి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మేళాలో ఉపాధ్యాయులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మైనార్టీ సంక్షేమ అధికారికి సన్మానం

తిప్పాని విజయేందర్‌రెడ్డిని సన్మానించి స్వీట్ తినిపిస్తున్న దుర్గం ప్రభాకర్

దురాజ్‌పల్లి : సూర్యాపేట జిల్లాకు చెందిన బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు, సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, బిషప్ డా.దుర్గం ప్రభాకర్ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఉత్తమ సామాజిక సేవా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి తిప్పాని విజయేందర్ రెడ్డిని కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమలో మైనార్టీస్ ఆఫీస్ సోఫ్ట్ గుగులోత్ గిరి, టి. మంగతాయి, ఆనంద్, ఎస్‌కే. అబ్దుల్లా, రుక్సాన సుల్తానా, కొండ చంద్రు, తదితరులు పాల్గొన్నారు.

24గంటల కరెంట్ ఇవ్వాలి
అర్వపల్లి : వ్యవసాయానికి ఉచితంగా 24 గంటల కరెంట్ ఇస్తున్నామని అధికారులు చెబుతున్నా 7గంటలు కూడా సక్రమంగా రావడం లేదని యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కేసాని రాహుల్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పగటిపూట కరెంట్ ఇవ్వకుండా రాత్రి వేళలో కొద్దిసేపు ఇవ్వడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.

ఐద్వా 13వ జాతీయ మహాసభలకు ఎంపిక
దురాజ్‌పల్లి : కేరళలోని తిరువనతపురంలో ఈ నెల 6నుంచి 9వ వరకు జరిగే ఐద్వా జాతీయ మహాసభలకు ప్రతినిధిగా ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు, జిల్లా కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ ఎంపికైంది.

వ్యవసాయ కూలీ చట్టం అమలు చేయాలి
నాగారం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీ చట్టాన్ని అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కడియం కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వ్యవసాయ కూలీ చట్టం అమలు కాకపోవడంతో కూలీలు శ్రమదోపిడీకి గురవుతున్నారని తెలిపారు. కూలి రేట్లు గిట్టుబాటు కాకపోవడంతో కూలీలు పట్టణాలకు వలస పోతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకంలో బడ్జెట్‌ను పెంచి, కూలీలకు 200 రోజుల పని కల్పించాలని, రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని కోరారు. ఆయనతో పాటు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కండె భిక్షం, సోమయ్య, రోజ, స్వరూప, నాగమ్మ, అంజయ్య, శ్రీను తదితరులు ఉన్నారు.

వన నర్సరీ పరిశీలన

నర్సరీ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఇందిర

నూతనకల్ : మొక్కల పెంపకంలో నర్సరీ నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీఓ ఇందిర కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని వన నర్సరీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ మామిడి శ్రీరాములు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కిశోర్, తదితరులు

నాగారం : మండల పరిధిలోని పేరబోయినగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకుడు తీగుళ్ల ప్రశాంత్ మాతృమూర్తి, సర్పంచ్ తీగుళ్ల స్వరూపప్రశాంత్ అత్త తీగుళ్ల రామనర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ మంగళవారం మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఎంపీపీ కూరం మణివెంకన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని అంబయ్యగౌడ్, దోమల బాలమల్లు, యారాల రాంరెడ్డి, యారాల నర్సింహారెడ్డి, ఎర్ర యాదగిరి, వడ్డే పరశురాములు, ఈరేటి అంజయ్య, ఈదుల కిరణ్, బోయిని లింగమల్లు, గుంటకండ్ల ముకుందారెడ్డి, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై మున్సిపల్ కమిషనర్‌కు వినతి

వినతిపత్రం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సూర్యాపేట : పట్టణంలో ప్రజాసమస్యలపై మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సూచనల మేరకు కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు కక్కిరేణి శ్రీనివాస్, మడిపల్లి విక్రమ్ మాట్లాడారు. సూర్యాపేట పట్టణంలో పారిశుద్ధ్యం పడకేసిందన్నారు. రోడ్లు మొత్తం గుంతలమయంగా మారాయని తెలిపారు. వార్డుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల అంచనాలను కౌన్సిలర్లు అందించినా ఈ నెల 5న జరిగే సాధారణ సమావేశ ఎజెండాలో చేర్చలేదన్నారు. వెంటనే అభివృద్ధి పనులను ఎజెండాలో చేర్చడంతోపాటు ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎడ్ల గంగా భవాని, వేములకొండ పద్మ, ఐఎన్‌టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండపల్లి సాగర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కుందమల్ల శేఖర్, సూర్యాపేట మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు యడ్ల వీరమల్లు యాదవ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు పిడమర్తి మల్లయ్య, నాగుల వాసు, ఐఎన్‌టీయూసీ పట్టణ అధ్యక్షుడు రెబల్ శ్రీను, జిల్లా కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నూతనకల్ : క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ


మద్దిరాల : నూతన సంవత్సర క్యాలెండర్‌ను టీఎస్ యూటీఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు రమావత్ రమేష్, ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య, ఉపాధ్యాయులు గోపి, వెంకటశ్వర్లు, రమేష్, సయ్యద్, వెంకటమ్మ, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : యూటీఎఫ్ 2023 సంవత్సర క్యాలెండర్లు, డైరీలను మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు పోలేపాక రవీందర్, యూటీఎఫ్ నాయకులు రవీందర్‌రెడ్డి, వెలుగు రమేష్, శ్రీనివాస్, ఎల్లయ్య, ఆంజనేయులు, దేవరాజ్, కళమ్మ, జగన్, వెంకటేశ్వర్లు, రమేష్, సూర్యప్రకాశ్, నాగరాజు, శ్రీనివాస్, గురువయ్య, యాదిరెడ్డి పాల్గొన్నారు.

నూతనకల్ : టీపీయూఎస్, టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్లను ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి మంగళవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి, తహసీల్దార్ ఎండీ. జమీరుద్దీన్, ఎంఈఓ రాములు నాయక్, దామెర శ్రీనివాస్, శోంబాబు, యరగాని లింగయ్య, జలగం క్రాంతిప్రభ, సాలేహబేగం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

తిరుమలగిరి : హైదరాబాద్‌లో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు


చివ్వెంలలో బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

తిరుమలగిరి : బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆయా పార్టీలకు చెందినవారు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాస గృహం వద్ద బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, వెలిశాల సర్పంచ్ ఆకుల వీరయ్య, నాయకులు వేణురెడ్డి, భాస్కర్, మహేష్, తదితరులున్నారు.

చివ్వెంల : బి.చందుపట్ల గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి మండల పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధీర్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు చూసే ఆయా పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లోకి వస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయిళ్ల కృష్ణ, ఉపసర్పంచ్ శివరాత్రి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగుపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న ఉద్యానవనశాఖ అధికారి

తుంగతుర్తి : ఆయిల్‌పామ్ సాగులో అధిక దిగుబడి పొందవచ్చని ఉద్యానవన శాఖ అధికారి స్రవంతి అన్నారు. మంగళవారం గొట్టిపర్తిలో రైతులకు ఆయిల్‌పాం సాగుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంద వెంకన్న, ఆయిల్ కంపెనీ ఫీల్డ్ అధికారులు శశికుమార్, సుధాకర్, భద్రాచలం, నవీన్‌రెడ్డి, మోహన్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికీ చేర్చాలి

సమావేశంలో మాట్లాడుతున్న రేవూరి ప్రకాష్‌రెడ్డి

ఆత్మకూర్ (ఎస్) : కేంద్ర ప్రభుత్వ పథకాలను బీజేపీ పోలింగ్ బూత్ కార్యకర్తలు ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గ ప్రబారి రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నెమ్మికల్‌లో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అధ్యక్షతన నిర్వహించిన మండల పోలింగ్ బూత్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌ల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి ఫసల్‌బీమా యోజనను తీసుకువస్తే ఆ పథకానికి సంబంధించిన ప్రీమియంను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని తెలిపారు. అనంతరం పలువురు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పందిరి రాంరెడ్డి, కర్నాటి కిషన్, కాపా రవి, మమతారెడ్డి, అస్లాం, కరుణాకర్‌రెడ్డి, సంద్యాల సైదులు, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, వీరేందర్, పర్వతాలు, దండా వెంకట్‌రెడ్డి, లింగయ్య, కోటేష్, వెంకన్న, లింగరాజు, సారయ్య పాల్గొన్నారు.

బోధనోపకరణలతో విద్యాభ్యాసం సులభతరం

చివ్వెంల : బోధన సామగ్రి ప్రదర్శనను పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


నాగారం జెడ్పీ హెచ్ఎస్‌లో..

నూతనకల్ : బోధనోపకరణలతో విద్యార్థులకు బోధన సులభతరంగా ఉంటుందని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జిల్లా సెక్టోరియల్ అధికారి జనార్దన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి టీఎల్ఎం మేళాను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఇందిర, ఎంఈఓ రాములునాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభ్యసన సామర్థ్యం పెంపొందించేందుకే ..
నాగారం : విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచేందుకే రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో తొలిమెట్టు కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపీపీ కూరం మణివెంకన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మండల స్థాయి టీఎల్ఎం (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) మేళాను పరిశీలించి మాట్లాడారు. టీఎల్ఎంను ఉపయోగించి బోధిస్తే విద్యార్థుల్లో ప్రత్యక్ష అనుభవంతో పాటు అభ్యసన వేగవంతం అవుతుందన్నారు. బొమ్మల ద్వారా బోధిస్తే విద్యార్థులకు సులభంగా అవగతమవుతుందని తెలిపారు. అనంతరం మండలంలోని 19 ప్రాథమిక పాఠశాలల నుంచి ప్రతి సబ్జెక్ట్‌కు సంబంధించిన టీఎల్ఎంను తయారు చేసి, సులభంగా భావనలను ఎలా బోధించవచ్చో ప్రదర్శించారు. కార్యక్రమంలో జిల్లా ఏఎంఓ జనార్దన్, ఎంఈఓ బాలునాయక్, మండల నోడల్ అధికారి వాసం ప్రభాకర్, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు పల్స వెంకన్న, నారాయణ పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే లక్ష్యం కలిగి ఉండాలి
చివ్వెంల : విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని కలిగి ఉండాలని జెడ్పీటీసీ సభ్యుడు భుక్యా సంజీవ్ నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొలిమెట్టు విద్యాభ్యాస సామగ్రి ప్రదర్శనను పరిశీలించి మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు సులువైన పద్ధతిలో బోధించి వారి సామర్థ్యాలను పెంపొందించాలన్నారు. ఈ సందర్భంగా సామగ్రి ప్రదర్శనలో ఉత్తమ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి జనార్దన్, ఎంఈఓ గోపాల్‌రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జూలకంటి సుధాకర్‌రెడ్డి, మండల నోడల్ అధికారి కళారాణి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

వరిలో యాజమాన్య పద్ధతులపై అవగాహన
పెన్‌పహాడ్ : కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గడ్డిపల్లిలో అగ్రికల్చర్ శిక్షణ పొందుతున్న విద్యార్థులు వరిలో యాజమాన్య పద్ధతులపై రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు సత్య, రాజేష్, రవి, సంతోష్, బలరామ్, శినందు, రైతులు వేణు, సుధాకర్ పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి
నూతకనల్ : కేజీబీవీల్లో పని చేస్తున్న నాన్‌టీచింగ్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 11న హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కేజీబీవీ నాన్‌టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గంటా నాగయ్య కోరారు. మంగళవారం మండల కేంద్రంలో పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేజీబీవీ నాన్‌టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జ్యోతి, మల్లికాంబ, సునంద, విజయలక్ష్మి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు సిద్ధం చేయాలి
సూర్యాపేట రూరల్ : హరితహారానికి మొక్కలు సిద్ధం చేయాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. మంగళవారం ఎర్కారం, సపవత్ తండా గ్రామాల్లో నర్సరీలను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ మౌనిక పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ
దురాజ్‌పల్లి : రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ నేటి నుంచి జనవరి 11 వరకు నిర్వహించనున్న రవాణా రంగ కార్మికుల సంఘర్షణ యాత్ర పోస్టర్‌ను మంగళవారం జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి ఎం. రాంబాబు, గ్రామిక మహిళా కన్వీనర్ యాకలక్ష్మి, ఎం. సుందరయ్య, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి నివాళులు
అర్వపల్లి : లోయపల్లి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంచాల నర్సయ్య తండ్రి, సీనియర్ నాయకుడు గోపయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో అతడి మృత దేహానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, జిల్లా నాయకుడు మన్నె లక్ష్మీనర్సయ్యయాదవ్, సర్పంచ్ గాదరి శాంతమ్మ, మాజీ సర్పంచ్ గంగయ్య, మార్కెట్ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి ఉన్నారు.